# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 417 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,ఆదివారం.20.07.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి






## భారీ వర్షాలు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

హైదరాబాద్‌లో భారీ వర్షం నేపథ్యంలో అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన సీఎం రేవంత్ జి హెచ్ ఎం సి, హెచ్ఎండిఏ , వాటర్ వర్క్స్ , విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచనలు ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ , హైడ్రా బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం వర్షంతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

## క్రీడా రంగానికై ప్రముఖ క్రికెటర్ కిర్మాణిని సీఎం రేవంత్ రెడ్డి తో జి నా కు ఈ పరిచయం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

శనివారంరోజు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి అధికార నివాసంలో, భారత క్రికెట్ దిగ్గజం శ్రీ సయ్యద్ కిర్మాణి , ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశానికి కీలకంగా వ్యవహరించిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి . క్రీడా అభివృద్ధిపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఆయన స్వయంగా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం క్రీడలకు అనువైన వేదికగా ఎదుగుతోంది. లెజెండ్స్ ద్వారా యువతకు ప్రేరణ కలిగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ భేటీని ఏర్పాటు చేశాం, అని పేర్కొన్నారు. సయ్యద్ కిర్మాణి రాష్ట్రంలోని క్రీడా విధానాలపై అభినందనలు తెలియజేస్తూ, యువతలో ప్రతిభను వెలికితీయాల్సిన అవసరాన్ని సూచించారు. ముఖ్యమంత్రి కూడా కిర్మాని క్రికెట్ సేవలను ప్రశంసిస్తూ, రాష్ట్రానికి ఆయన మార్గనిర్దేశం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది. రాబోయే రోజుల్లోవివేక్ వెంకటస్వామి సహకారంతో తెలంగాణలో క్రీడలకు మరింత బలం చేకూరనుంది.

## ట్యాపింగ్ ఆరోపణలను ఖండించిన మంత్రులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్. చేసిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఖండించారు. ఎవరి ఫోన్లను తమ ప్రభుత్వం ట్యాప్ చేయడం లేదని, కేటీఆర్ దగ్గర ఏదైనా సమాచారం ఉంటే పంపించాలన్నారు. సీ.ఎంను అసభ్య పదజాలంతో దూషించడాన్ని తప్పుబట్టారు. ఫోన్లు ట్యాప్ చేసి వినేంత రహస్యాలు తమ ప్రభుత్వంలో లేవని ఉత్తమ్ అన్నారు. సీ.ఎం పదవి కోసం తాము ఆశపడటం లేదని, మరో మూడేళ్లు రేవంతే సీ.ఎం అని పొంగులేటి పేర్కొన్నారు.

## పరిష్కరించాలని చూస్తే తప్పుపడతారా జలవివాదంపై బండి సంజయ్

**జనగామ జిల్లా నివాస్ న్యూస్ జులై 19**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు.

ఎందుకు అరెస్ట్ చేయలేదు?

ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు.

బీసీలకు అన్యాయం..

మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు..

## శనివారం రోజు తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేయడం కేంద్ర నిధులు పరోక్ష పన్నులపై చర్చించనున్నారు. ప్రజలపై భారం లేకుండా ఆదాయాన్ని పెంచే మార్గాలు ఆరు గ్యారంటీల అమలు ఇందిరమ్మ ఇళ్లు ఖరీఫ్ సాగుపైనా సమీక్షించనున్నారు.

## ఉప్పాడ సమస్యకు శాశ్వత పరిష్కారంపవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19**

కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'దీనికోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు పంపారు. 'రూ.323కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ పరిశీలిస్తోంది. కోత వల్ల ఏటా 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయి' అని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు అంతర్జిలాల బదిలీలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : ఉపాధ్యాయుల అంతర్జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో అనేక మంది ఉపాధ్యాయులు అంతర్జిలాల బదిలీల కోసం ఎదురుచూస్తున్నారని సంఘం అధక్ష ప్రధాన కార్యదర్శులు ఎజిఎస్ గణపతిరావు, కె.ప్రకాశ్‌రావు శనివారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీల కోసం చట్టం చేసి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో, సమర్ధులైన అధికారులతో బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రభుత్వానికి అభినందలు తెలిపారు.

## బోనాల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు20, 21వ తేదీల్లో అమల్లోకి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**



హైదరాబాద్ సిటీబోనాల వేడుకల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆయా ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 20, 21వ తేదీల్లో ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.

లాల్ దర్వాజా ఆలయం పరిసరాల్లో

సింహవాహిని మహంకాళి లాల్ దర్వాజా ఆలయంలో ఈనెల 21న నిర్వహించే బోనాల సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఆలయ పరిసరాల్లో సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. ఇంజన్‌బౌలి, ఫలక్‌నుమా వైపు నుంచి ఆలియాబాద్ వైపుకు వచ్చే వాహనాలను న్యూ షంషేర్‌గంజ్ నుంచి గోశాల, మిస్రీగంజ్ వైపునకు మళ్లిస్తారు. మహబూబ్‌నగర్ క్రాస్‌రోడ్ నుంచి ఆలియాబాద్ వైపునకు వచ్చే వాహనాలను ఇంజన్‌బౌలి నుంచి జమనుమా, గోశాల వైపునుకు డైవర్ట్ చేస్తారు. నాగులచింత, సుధాటాకీస్ వైపు నుంచి లాల్‌దర్వాజా వైపునకు వచ్చే వాహనాలను గౌలిపురా వైపునకు పంపుతారు. చార్మినార్ వైపు నుంచి నల్లచింత వైపుకు వచ్చే వాహనాలను హరిబౌలి, ఓల్గా హోటల్ వైపునకు మళ్లిస్తారు. ఇంకా పలు రూట్లలో ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నామని" అని తెలిపారు.

పార్కింగ్ ప్రాంతాలు

ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలను నిలిపేందుకు షాలిబండ ప్రధాన రోడ్‌పై, ఆర్యవైశ్యమందిర్, వీడీపీ స్కూల్ గ్రౌండ్, మిత్రా స్పోర్ట్స్ క్లబ్, చార్మినార్ బస్‌టర్మినల్, ఢిల్లీగేట్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు.

అంబర్‌పేట్ మహంకాళి ఆలయ పరిసరాల్లో.

ఉప్పల్ నుంచి చాదర్‌ఘాట్, ఎంజీబీఎస్ వైపుకు వెళ్లే భారీ వాహనాలు, సిటీ బస్సులు, ఆర్టీసీ బస్సులను అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పైనుంచి పంపుతారు.

చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ టెంపుల్ పరిసరాల్లో..

చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ ఆలయ పరిసరాల్లో ఆదివారం, సోమవారం రోజుల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సాధారణ వాహనాలకు అనుమతి లేదు..

# పేదలకు వరం అన్నా క్యాంటీన్లుఎమ్మెల్యే అమిలినేని



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19**

ఎన్టీఆర్ పేదలకు 2 రూపాయలకు బియ్యం అందిస్తే.. నేడు చంద్రన్న 5 రూపాయలకు అన్నం పెడుతున్నారు మరొక అన్నా క్యాంటీన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తాం మండల కేంద్రాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ప్రారంభించేలా చూస్తాం రాష్ట్రంలో పేదల బ్రతుకుల్లో ఆనందం చూడాలని పరితపించి వారికి కడుపునిండా పట్టేడు అన్నం పెట్టాలని నాడు నందమూరి తారక రామారావు గారు పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యం అందిస్తే నేడు చంద్రన్న పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు పెట్టి 5 రూపాయలకే కడుపు నిండా భోజనం పెడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా అన్నా క్యాంటీన్లో నాయకులు, సామాన్యులతో కలసి టిఫిన్ చేసి అక్కడే స్థానికులతో మాట్లాడారు.. టిఫిన్ ఎలా ఉంటుంది, భోజనం రుచికరంగా ఉంటుందా, ప్రతి రోజు ఏమేమి పెడుతున్నారు అంటూ, ఇంట్లో ఇలాగే అన్ని రకాల వంటలు చేసుకుంటారా అంటూ టిఫిన్ చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు మూడు పూటల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను మూసేశారని దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభిచారని అన్నారు.. నాణ్యమైన భోజనం, రుచికరమైన టిఫిన్లు పెడుతూ పేదలకు వరంగా అన్నా క్యాంటీన్లు నిలుస్తున్నాయని, కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్లో కూడా మరొక అన్నా క్యాంటేన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామని, ప్రతి మండలంలోను అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలిపారు ఇంతమంది పేద ప్రజలకు వరమైన అన్నా క్యాంటీన్లు ఏర్పాటులో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కళ్యాణదుర్గం ప్రజలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు..

# కాలేజీలు కన్వికేషన్ కార్యక్రమానికి హాజరైన మంత్రి అశ్విని వైష్ణవినీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ రఘునందన్



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూలై 19**

సంగారెడ్డి జిల్లా కంది మండల్ ఐఐటికీ కేంద్ర రైల్వే మరియు ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ – ఐటీ శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణ ఐఐటి హైదరాబాద్ కాలేజీలో జరుగుతున్న కాన్వకేషన్ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వారిని మర్యదపూర్వకంగా ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎం ఎల్. సి డాక్టర్అంజి రెడ్డి . మెదక్ ఎంపీ రఘునందన్ రావు . సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు.కలిసి వారికి స్వాగతం పలకడం జరిగింది..

# ప్లాస్టిక్ నిషేదిద్దాం ఆరోగ్యాలను కాపాడుకుందాంఎమ్మెల్యే అమిలినేని

## ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ నిర్మూలిద్దాం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

ప్లాస్టిక్ ను మన జీవితాల నుంచి నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛాంధ్ర.. స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పాల్గొని ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన ధరిచేరకుండా ఉంటాయాని, అందుకోసం బాధ్యత కలిగిన పౌరులుగా సమాజం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించి మన వంతుగా సమాజం కోసం పాటుపడాలన్నారు

# ట్యాపింగ్ ఆరోపణలను ఖండించిన మంత్రులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్. చేసిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఖండించారు. ఎవరి ఫోన్లను తమ ప్రభుత్వం ట్యాప్ చేయడం లేదని, కేటీఆర్ దగ్గర ఏదైనా సమాచారం ఉంటే పంపించాలన్నారు. సీ.ఎంను అసభ్య పదజాలంతో దూషించడాన్ని తప్పుబట్టారు. ఫోన్లు ట్యాప్ చేసి వినేంత రహస్యాలు తమ ప్రభుత్వంలో లేవని ఉత్తమ్ అన్నారు. సీ.ఎం పదవి కోసం తాము ఆశపడటం లేదని, మరో మూడేళ్లు రేవంతే సీ.ఎం అని పొంగులేటి పేర్కొన్నారు.


# విశాఖపట్నంలో భారీ అగ్ని ప్రమాదం.




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూలై 19**

విశాఖపట్నం గండిగుండంలోని ఐటీసీ గోదాంలో భారీగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని 8 అగ్నిమాపక వాహనాలతో మంటలు ఆర్పేశారు. గోడౌన్ పూర్తిగా దగ్ధం అవడంతో కోట్ల రూపాయలు నష్టం జరిగినట్లు సమాచారం

# టీటీడీ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులపై వేటు




**తిరుమల నివాస్ న్యూస్ జూలై 19**

నలుగురు అన్యమత ఉద్యోగులను సస్పెండ్ చేసిన టీటీడీ.. క్వాలిటీ కంట్రోల్ డి ఈ. బి.ఎలిజర్, బర్డ్ హాస్పిటల్ స్టాఫ్ నర్స్ ఎస్.రోసి, ..ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో పనిచేస్తున్న అసుంత, బర్డ్ ఆస్పత్రిలో గ్రేడ్-1 ఫార్మాసిస్ట్ ఎం.ప్రేమావతి సస్పెన్షన్..

# స్థానిక' ఎన్నికలు. పంచాయతీరాజ్ శాఖ కీలక ఆదేశాలు జారీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల డీపీవోలకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరుపై శనివారమే మండలాలు, గ్రామాల వారీగా తనిఖీలు చేసి నివేదిక అందించాలని కోరింది. అవసరమైన చోట కొత్తవి సమకూర్చేందుకు ఇండెంట్ పంపాలని స్పష్టం చేసింది. కాగా బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ రాగానే నోటీఫికేషన్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది..

# బీటెక్ సీట్లు ఫస్ట్ ఫేజ్‌లోనే 93 శాతం భర్తీ

**రాష్ట్రవ్యాప్తంగా 77,561 మందికి అలాట్‌మెంట్**

**అత్యధికంగా సీఎస్ఈలో 57,042 సీట్లు నిండినయ్**

**82 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ**

**విద్యార్థులు కాలేజీల్లో రిపోర్ట్ చేసేందుకు ఈ నెల 22 వరకు చాన్స్**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

హైదరాబాద్, రాష్ట్రంలో బీటెక్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తయింది. టీజీ ఎప్ సెట్ తొలి విడత సీట్ల కేటాయింపులోనే 93.3 శాతం భర్తీ అయ్యాయి. ఈ వివరాలను శుక్రవారం టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 172 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, వాటిలో 83,054 కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి. 95,256 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకాగా, వారిలో 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వాళ్లంతా 59,31,279 వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు శుక్రవారం సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. మొత్తం 83,054 సీట్లకు గాను 77,561 మందికి సీట్లు అలాట్ చేశారు. వీరిలో 6,083 మందికి ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు కేటాయించారు. మరో 5,493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన 16,793 మందికి సీట్లు కేటాయించలేదు. మొత్తం 82 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండగా.. వాటిల్లో ఆరు గవర్నమెంట్ కాలేజీలు ఉన్నాయి. సీట్లు వచ్చిన విద్యార్థులు ఈ నెల 22లోగా tgeapcet.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని అధికారులు సూచించారు. కాగా, ఎన్సీసీ, స్పోర్ట్స్ కోటా సీట్లను తర్వాత కేటాయించనున్నారు.

సీఎస్ఈకి ఫుల్ డిమాండ్

సీఎస్ఈ, దాని అనుబంధ బ్రాంచ్‌లకు ఫుల్ డిమాండ్ నెలకొన్నది. ఆయా కోర్సుల్లో 58,742 సీట్లు ఉండగా.. 57,042 సీట్లు అలాట్ అయ్యాయి. కేవలం 1,700 సీట్లు మాత్రమే మిగిలాయి. మొత్తం 17 బ్రాంచులకు గాను ఆరు బ్రాంచుల్లో వందశాతం సీట్లు నిండాయి. రెండు, మూడు బ్రాంచులు మినహా మిగిలిన అన్నీ కూడా 90 శాతానికి పైగా




సీట్లు నిండాయి. ట్రిపుల్ ఈ, దాని అనుబంధ బ్రాంచుల్లో 16,112 సీట్లు ఉంటే 14,054 (87.23%) సీట్లు నిండాయి. సివిల్, మెకానికల్ తదితర బ్రాంచుల్లో 7,100 సీట్లు ఉంటే 5,632 (79.32%) నిండాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1,100 సీట్లుంటే 833 విద్యార్థులకు కేటాయించారు.

మాక్ అలాట్మెంట్ సక్సెస్

రాష్ట్రంలో తొలిసారిగా మాక్ సీట్ల అలాట్మెంట్ విధానం తీసుకొచ్చారు. ఈ నెల 12న 77,154 మందికి సీట్లు కేటాయించారు. ఆ తర్వాత రెండ్రోజుల పాటు వెబ్ ఆప్షన్ల మార్పునకు చాన్స్ ఇవ్వగా.. 44,553 మంది ఆప్షన్లు మార్చుకున్నారు.దీంతో 36,544 మందికి మాక్ అలకేషన్‌లో వచ్చిన కాలేజీలు, బ్రాంచులు మారాయి. ఇది విద్యార్థులకు ఉపయోగకరంగా మారింది.

ఇంజనీరింగ్ సీట్ల వివరాలివీ

| సంస్థ | కాలేజీలు | సీట్లు | భర్తీ | ఖాళీ | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| గవర్నమెంట్ కాలేజీలు | 01 (కోస్గి) | 195 | 94 | 101 | 48.2 |
| ప్రభుత్వ వర్సిటీలు | 20 | 6,108 | 5,151 | 957 | 84.3 |
| ప్రైవేటు వర్సిటీలు | 2 | 1,367 | 1,357 | 10 | 99.2 |
| ప్రైవేటు కాలేజీలు | 149 | 75,384 | 70,959 | 4,425 | 94.1 |

# ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు

ములుగు నివాస్ న్యూస్ జూలై 19

శనివారం ఈరోజున గోవింద రావుపేట మండల కేంద్రానికి చెందిన తుమ్మల భద్రయ్య, మామిడి అన్నమ్మ మరియు వల్లపుదాసు లచ్చమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య,



మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల నాయకులు సూరపనేని సాయిబాబు, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మాజీ సర్పంచ్ లావుడ్య లక్ష్మి -జోగా నాయక్, వంగూరి నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలకు చెక్ హైదరాబాద్‌లోకి జిల్లాల బస్సులు రాకుండా కొత్త బస్ టర్మినల్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

హైదరాబాద్ లో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ఆర్టీసీ అడుగులు వేస్తోంది. అంతర్రాష్ట్ర బస్సుల రాకపోకల కోసం కొత్త బస్ టెర్మినల్‌ను ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, నగర రద్దీ తగ్గి ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసే అవకాశముంది. హైదరాబాద్‌కు మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట, నాగర్‌కర్నూల్ వంటి దక్షిణ తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా బస్సులు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ బస్సులన్నీ నగర కేంద్రంలోని ఎంజీబీఎస్ కు చేరడానికి ట్రాఫిక్ కారణంగా ఆలస్యమవుతోంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని కొత్త ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఆరాంఘర్ ప్రాంతాన్ని ఈ టెర్మినల్ కోసం ఎంపిక చేశారు. ఇక్కడ ఇప్పటికే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ అంగీకరించింది. ఈ భూమిని అధికారికంగా బస్ టెర్మినల్ కోసం కేటాయించాలని 2025 జనవరిలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయినా ఇప్పటివరకు ఈ ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద పెండింగ్‌లోనే ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం రెండు ప్రధాన బస్ టెర్మినల్స్ ఉన్నాయి. వీటిలో ఒకటి ఎంజీబీఎస్. ఇక్కడికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వెళ్లే బస్సులు వస్తుంటాయి. ఇక మరో టర్మినల్ జేబీఎస్. సికింద్రాబాద్‌లో ఉన్న ఈ స్టేషన్ ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి బస్సులు వస్తుంటాయి. ఈ రెండు బస్ స్టేషన్లపై ఒత్తిడి పెరుగుతోంది. అదే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఈ



స్టేషన్లకు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. నూతన టెర్మినల్ ఏర్పాటుతో పాటు నగరంలోకి ప్రవేశించే బస్సుల సంఖ్య తగ్గుతుంది. ఇది ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడమే కాదు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. రాత్రిపూట నగరంలోకి వచ్చే బస్సులు నేరుగా ఆరాంఘర్ టెర్మినల్ వద్దే ఆగిపోతే, నగరప్రజలకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇప్పటికే భూ సంబంధిత నివేదికలు సిద్ధమవుతున్నాయి. రంగారెడ్డి కలెక్టరేట్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించగానే బస్ టెర్మినల్ నిర్మాణం ప్రారంభమవుతుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ నగరానికి మరో కీలక బస్సు కేంద్రం లభించనుంది. నగర చుట్టుపక్కల ఉన్న జిల్లాల ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారే అవకాశం ఉంది. కాగా గతంలో నగరానికి నాలుగు వైపుల ఇలాంటి టర్మినల్స్‌ను నిర్మించే ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులన్నీ ఆయా మార్గల్లో ఉన్న టర్మినల్స్‌కు మాత్రమే పరిమితమవుతాయి. అక్కడి నుంచి ప్రయాణికులు సిటీ బస్సుల్లో నగరంలోకి వెళ్లాల్సి ఉంటుంది. మరి ఈ టర్మినల్స్ ఆరంఘర్‌తోనే ఆగిపోకుండా నగర నలుమూలల విస్తరిస్తుందో చూడాలి.

# లిక్కర్ స్కామ్ కేసులో నేడు ఛార్జ్‌షీట్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

జూలై 19 ఆంధ్రప్రదేశ్ వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఇప్పటివరకు 11 మంది నిందితులను విచారించి కీలక ఆధారాలు సేకరించింది. వాటితో ఛార్జ్‌షీట్ రూపొందించింది. దీన్ని శనివారం ఏసీబీ కోర్టులో దాఖలు చేయనుంది. అయితే ఈ స్కామ్‌లో బిగ్‌బాస్‌కు సంబంధించి ఇప్పటికే సిట్ కీలక ఆధారాలు సేకరించింది. తాజాగా




అభియోగపత్రంలో మరికొందరిని నిందితులుగా చేర్చే అవకాశముంది.

# వాళ్ల గుండెల్లో నిద్రపోతా చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19**

హింసా రాజకీయాలు చేసే వారి గుండెల్లో నిద్రపోతానంటూ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాజకీయాల్లోకి నేరస్తులు వచ్చారు. మీ ఆస్తులను కబ్జా చేశారు. నేరస్తులను అడ్డుకోలేమా? హత్యా రాజకీయాలను ప్రోత్సహించకూడదు. ఇంట్లో చెత్తను శుభ్రం చేసినట్లే.. నేర రాజకీయాలను క్లీన్ చేయాలి' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# గూగుల్, మెటాకు ఈడీ సమన్లు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ కేసుకు సంబంధించి గూగుల్, మెటాకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నెల 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేసిన కేసులో గూగుల్, మెటాను ఈడీ విచారించనుంది. ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు, ఇన్ఫ్లుయెన్సర్లపై ఈడీ దృష్టి సారించింది.

# పుట్టింటికి కాన్పుకు వెళ్లి వచ్చేసరికి ఇల్లును అమ్మేసిన భర్త




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

తెలంగాణ డెలివరీ కోసం పుట్టింటికి వెళ్లిన ఓ మహిళ తిరిగి వచ్చేసరికి భర్త ఇంటిని అమ్మేసిన ఘటన హైదరాబాద్లో చోటుచేసుకుంది. కూకట్పల్లిలోని శాంతినగర్కు చెందిన నికితా – శ్రావణ్ దంపతులు.. గొడవల నేపథ్యంలో నికితా పుట్టింటి వద్ద ఉండిపోయింది. ఐటీ ఉద్యోగం చేస్తున్న నికిత ఇంటి ఈఎంఐలు చెల్లిస్తుంది. కాగా బిడ్డపుట్టిన తర్వాత తిరిగి వచ్చేసరికి ఇంట్లో వేరే వారు ఉండటం చూసి నికిత షాక్ అయ్యింది. ఫోన్ చేసినా భర్త స్పందించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# హుజురాబాద్లో నా ఓటమికి కుట్రలు జరిగాయి ఎంపీ ఈటల



**హైదరాబాద్ నివాస్ న్యూస్ 19**

తెలంగాణ : హుజురాబాద్ తాగ్యాలకు అడ్డా అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. 'నేను పదవుల కోసం పార్టీ మారలేదు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్కు నా నిర్ణయాలు నిర్మోహమాటంగా చెప్పాను. హుజురాబాద్ ఉప ఎన్నికలో ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. లేకున్నా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను. గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు' అని అన్నారు.

# 23.తేదీన.విద్యాసంస్థల.పాఠశాలలు, కళాశాలల.బంద్ ను విజయవంతం చేయండి

## వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ తెలిపారు., శనివారం ఆయన అమరచింతలో మాట్లాడుతూ బంద్ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటుందని, ఆయన అన్నారు. వర్కింగ్ ప ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని వారు ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రవీణ్ ఈశ్వర్ బుజ్జి ఆకాశ సిద్ధార్థ అభిలాష నవీను చిన్నా సూరి పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దంపతుల భిక్షాటన



**వేములవాడ నివాస్ న్యూస్ జూలై 19**

తమకు న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాళ్లపల్లి అక్షయ్ మమత దంపతులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. రేషన్ కార్డు కోసం గత మూడు నెలలుగా తాము ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓపిక నశించి విలేకరులను ఆశ్రయించామని తెలిపారు. సమస్యను విలేకరుల ద్వారా తహసిల్దార్ కు వివరించగా మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# చికెన్ షాప్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19**

కావలి పట్టణం వైకుంఠపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన చికెన్ షాప్(క్వాలిటీ కట్స్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన చికెన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి . కావలి పట్టణ ప్రజలకు నాణ్యమైన చికెన్,మటన్, ఫిష్ ను సప్లై చేయాలని కస్టమర్ మనసును గెలుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.. షాపు ఓపెనింగ్ కి వచ్చిన ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు,వైకుంఠపురం టిడిపి నాయకులు కార్యకర్తలు కావ్య అభిమానులు భారీగా పాల్గొన్నారు

# ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్.మండలం ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బోనాల సంబురాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థుల్లో పెంపొందుతాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రభలకుండ బోనాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. బోనాలలో వాడేటువంటి పసుపు మరియు వేపాకు యాంటీబయాటిక్ గా పనిచేసి వ్యాధులు రాకుండా కాపాడుతాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, పావని ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెలకు ఆరు వేల భరణం కట్టలేకసెకండ్ వైఫ్ ను పోషించలేకచైన్ స్నాచర్గా మారిన భర్త

**మహారాష్ట్ర/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

దొంగతనాల వెనుక మోటో కొన్నిసార్లు విచిత్రంగా అనిపిస్తుంటుంది. కొందరు ఏ పని చేతకాక.. సోమరితనంతో.ఈజీ మనీ కోసం దొంగతనాలకు అలవాటు పడుతుంటారు. మరికొందరు పరిస్థితుల కారణంగా దొంగలుగా మారుతుంటారు. దీనికి సరైన ఉదాహరణే ఈ స్టోరీ. భార్యకు భరణం చెల్లించడం కోసం దొంగగా మారిన వ్యక్తి చెప్పిన విషయాలు తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. భార్యకు భరణం కట్టేందుకు దొంగతనం చేసిన ఘటన మహారాష్ట్ర నాగ్ పూర్ సమీపంలో చోటు చేసుకుంది. మన్కాపూర్ లోని గణపతినగర్ కు చెందిన కన్నయ్య నారాయణన్ బౌరుషి అనే వ్యక్తి చైన్ స్నాచింగ్ చేసి దొరికిపోయాడు. 74 ఏళ్ల మహిళ మెడలో చైన్ దొంగిలించడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. జయశ్రీ జైకుమార్ గాడే అనే 74 ఏళ్ల మహిళ ఫిబ్రవరి 22న మనిష్ నగర్ ఏరియాలో తన చైన్ ఎత్తుకెళ్లారని కంప్లైంట్ ఇచ్చింది. దీంతో కేసు బుక్ చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఎట్టకేలకు చైన్ స్నాచర్ ను పట్టుకున్నారు.

భరణం చెల్లించేందుకే

చైన్ కేసు ఫిబ్రవరీలో కంప్లైంట్ ఇస్తే మొత్తానికి జులై లో దొరికిపోయాడు దొంగ. కెమెరాలు, స్థానిక దొంగల నుంచి లభించిన వివరాలతో ఎట్టకేలకు పట్టుకున్నారు. అయితే విచారణ సందర్భంలో కన్నయ్య చెప్పిన వివరాలు విని పోలీసులు షాక్ అయ్యారు. తప్పని పరిస్థితుల్లో దొంగతనాలకు అలవాటు పడినట్లు చెప్పాడు. నెలకు రూ.6 వేలు తన మాజీ భార్యకు భరణం చెల్లించాలని.. అందుకే చైన్ స్నాచింగ్ చేస్తున్నట్లు చెప్పాడు. విడాకుల కేసులో తన భార్యకు నెలకు రూ.6000 చెల్లించాల్సిదిగా కోర్టు తీర్పు ఇచ్చిందనీ. అప్పటినుంచి




దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పాడు.

కన్నయ్య కోవిడ్-19 (కరోనా) సమయంలో రెండో వివాహం చేసుకున్నాడు. అయితే గత రెండేళ్లుగా ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నాడు. కోర్టు తీర్పు ప్రకారం నెలనెలా భరణం కట్టాల్సి ఉందని. ఉద్యోగం లేక.. డబ్బులు లేక దొంగతనాలు చేసి భరణం చెల్లిస్తున్నట్లు చెప్పటంతో ఆశ్చర్యానికి గురయ్యారు పోలీసులు. ఈ రెండు మూడు నెలల్లో నాలుగు చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నాడు.

గోల్డ్ వ్యాపారి అరెస్టు

విచారణలో గోల్డ్ ఎక్కడ అమ్ముతున్న విషయం చెప్పాడు కన్నయ్య. దొంగిలించిన గోల్డ్ ను కొంటున్న వ్యాపారిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రీ సాయి జువెల్లర్స్ కు చెందిన అమర్దీప్ కృష్ణారావు నఖతే ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. చట్టప్రకారం దొంగిలిచన సొమ్మును కొనటం, అమ్మటం నేరం అని చెప్పారు. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం.. అతను అమ్మిన వస్తువులు కొన్న వారిని ఐడెంటిఫై చేశారు. వారి నుంచి ఒక బైక్, మొబైల్ ఫోన్, 10 గ్రా. బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రెండు లక్షల రూపాయలు ఉంటుందని చెప్పారు పోలీసులు.

# ఇంక్కా చావడంలేదు ఏం చేయాలిభర్తను చంపుతూ ప్రియుడితో భార్య చాటింగ్

**ఢిల్లీ)హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

దేశ రాజధాని ఢిల్లీ లో ఇటీవల సుష్మిత .అనే మహిళ తన బావ రాహుల్తో వివాహేతర బంధం పెట్టుకుని భర్త కరన్దేవ్ (36) ను హత్యచేసింది. ప్రియుడు రాహుల్ నుంచి ఇన్స్టా చాటింగ్లో సలహాలు తీసుకుంటూ భర్త ప్రాణాలు తీసింది. మృతుడి సోదరుడు కునాల్ దేవ్ పోలీసులకు ఇచ్చిన ఓ వీడియోలో నిందితుల చాట్స్ వెలుగులోకి వచ్చాయి. ఆ చాటింగ్స్ చూస్తే వాళ్లు ఎంత క్రూరంగా ప్రవర్తించారో అర్థమవుతోంది. ముందుగా సుష్మిత రాహుల్కు పంపిన చాట్లో 'నిద్రమాత్రలు తీసుకున్న తర్వాత చనిపోవడానికి ఎంత సమయం పడుతుందో ఒకసారి చెక్ చెయ్. అతడు నిద్రమాత్రలు కలిపిన అన్నం తిని మూడు గంటలు అయ్యింది. ఇంతవరకు వాంతులు లేవు. స్పృహ కోల్పోలేదు. ఏమి కావడం లేదు. ఇంకా చావడం లేదు. ఇప్పుడు ఏం చేద్దాం. ఏదో ఒక ఉపాయం చెప్పు' అని అడిగింది. అందుకు రాహుల్ బదులిస్తూ.. 'అయితే అతడిపై నిద్రమాత్రల ప్రభావం కనిపించకపోతే కరెంట్ షాక్ పెట్టు' అని పేర్కొన్నాడు. అందుకే సుష్మిత 'షాక్ ఎలా పెట్టాలి' అని అడిగింది. దాంతో రాహుల్ 'టేప్ తో' అని బదులిచ్చాడు. ఆ తర్వాత 'ఆయన నిదానంగా శ్వాస తీసుకుంటున్నాడు' అని



సుష్మిత పేర్కొంది. 'అయితే నీ దగ్గర ఉన్న అన్ని మెడిసిన్ అతడికి వేసెయ్' అని రాహుల్ సూచించాడు. ప్రతిగా సుష్మిత 'అతడి నోరు తెరవడం నావల్ల కావడంలేదు. అతడి నోట్లో నీళ్లయితే పోయగలను. కానీ మెడిసిన్ వేయలేను. నువ్వు ఇక్కడికి రా. ఇద్దరం కలిసి అతడికి మెడిసిన వేయొచ్చేమో' అని పేర్కొంది. ఆ తర్వాత రాహుల్ సూచన మేరకు కరెంట్ షాక్ పెట్టి చంపింది. అతడు తీసుకున్న ఆహారంలో నిద్రమాత్రలు కలిపినట్లు పోస్టుమార్టంలో తేలడంతో బండారం బయటపడింది. సుష్మిత, ఆమె ప్రియుడు రాహుల్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# శ్రీ చైతన్య స్కూల్ ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు బోనాల పండుగ వేడుకలు





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అమ్మవారు,పోతురాజురూపాలలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ బోనం తెలంగాణకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కిరీటంవంటిదని,గ్రామీణ జీవనసంస్కృతికి, ప్రకృతికి తెలంగాణఆడబిడ్డలుఇచ్చేనివాళి అని వివరించారు. కొత్తగూడెం జోన్ ఏ.జి.యం.జయ ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాతే మన సంస్కృతి, సంప్రదాయాలైన కట్టు,బొట్టు, బతుకమ్మ,బోనానికి తగిన గుర్తింపు లభించిందని తెలిపారు.ఈ సందర్భంగా అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జ్ షమ్స్ ఇరామ్, పి.పి.టి.ఇన్చార్జ్ బండారు శిరీష మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.


## సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ



నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు, జూలై 19: కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా – రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ–లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు. గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు – శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

## జూలై 20 నుండిఆగస్టు



తిరుమల నివాస్ న్యూస్ జూలై 19

తిరుమల శ్రీవారి ఆలయం పక్కన గల పవిత్రమైన స్వామి పుష్కరిణి మరమ్మతు పనులు జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శ్రీవారి సాకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏడాది పుష్కరిణి మరమ్మతులు నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబరు 24 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో నెల రోజుల ముందుగానే ఈ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకొంటున్నారు. కావున ఈ నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. అదేవిధంగా ఈ నెల రోజుల పాటు భక్తులను పుష్కరిణిలోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది .

## పోలవరం ఎత్తు కుదింపు పాపం జగన్‌దే వైఎస్ షర్మిల



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19

ఆంధ్రప్రదేశ్ : మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదింపు పాపం జగన్‌దేనని షర్మిల మండిపడ్డారు. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలు తాకట్టుపెట్టారని గురువారం ఓ ప్రకటనలో ఆమె విమర్శించారు. 'వైఎస్ఆర్ కుమారుడై ఉండి ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును పాత డి పి ఆర్ ప్రకారమే 45.7 మీటర్ల ఎత్తులోనే నిర్మించాలని షర్మిల డిమాండ్ చేశారు.

## లిక్కర్ కేసులో గత పాలకులు అడ్డంగా దొరికి పోయారు సీఎం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 19

అమరావతిలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "మద్యం కుంభకోణంపై సిట్ విచారణ తుది దశకు చేరింది. అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. ఇప్పటివరకు కేసు విచారణ పారదర్శకంగా జరగాలన్న ఉద్దేశ్యంతో నిశ్శబ్దంగా ఉన్నాం. జగన్ తన తప్పులను కూడా మాపై నెట్టే వ్యక్తి. అందుకే నిజం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది" అని సీఎం అన్నారు.


## భూసేకరణ చేసి నష్టపరిహారం చెల్లిస్తాం సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19

తెలంగాణలో అత్యంత కీలకమైన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు డిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని AP సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. 'అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి నష్ట పరిహారం చెల్లిస్తాం. తుమ్మిడిహెట్టి నుంచి వికారాబాద్, తాండూరు, చేవెళ్ల వరకు నీరు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటాం' అని చెప్పారు.

## ఈ నెల 26న గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు ఈ నెల 26న గోవా గవర్నర్‌గా ప్రమాణం చేయనున్నారు. 26వ తేదీ ఉదయం 11:30 గంటలకు జరిగే ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనట్టు గోవా ప్రభుత్వం తెలిపింది. కాగా, శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేసినట్టు ప్రకటించారు.

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఇస్రో సేవలు



తిరుమల నివాస్ న్యూస్ జూలై 19

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల రూపకల్పనలో టీటీడీ ఇస్రో సేవలను వినియోగించుకోనుంది. కొన్నేళ్లుగా వాహన సేవల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను టీటీడీ లెక్కిస్తోంది. సెప్టెంబర్ 24 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే గరుడోత్సవం రోజున మాడవీధుల్లో భక్తుల రద్దీని శాటిలైట్ల ద్వారా గుర్తించి, సమాచారాన్ని తెలుసుకొని తద్వారా తగిన ఏర్పాట్లు చేయొచ్చని అధికారులు భావిస్తున్నారు.

## కొత్త రేషన్ కార్డులను అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గంలోనీ మాగనూర్ మండలంలో 900, క్రిష్ణ మండలంలో 789 మరియు మక్తల్ మండలంలో 2159 కొత్త రేషన్ కార్డులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మక్తల్ నియోజకవర్గంలో మొత్తం 7,001 కొత్త రేషన్ కార్డులను మంజూరు అయ్యాయని తెలియజేశారు. గత ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం వల్ల ప్రజలతో డీలర్లు, అధికారులు ఎన్నో మాటలు పడ్డారనీ గుర్తు చేశారు. ఆనాడు "వరి వేస్తే ఉరే అన్నారు", కాని ప్రజా ప్రభుత్వం వచ్చాకా మీరంతా సన్న రకం వరి వేసి పండించండి. మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి కొంటాం అని చెప్పి, కొని రైతులను ఆదుకున్నదని అన్నారు. రైతులు పండించిన సన్న రకం వరితో రైస్ మిల్లుల ద్వారా సన్న బియ్యాన్ని రేషన్ డీలర్లకు అందించి, ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. దేశంలోనే సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి, ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, కొత్త రేషన్ కార్డుల లబ్దిదారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం మంత్రి వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం. ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి , నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ సందర్భంగా వారు మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, నర్వ మరియు ఉట్కూర్ మండలాల్లోని మహిళా సమాఖ్య సంఘాలకు 1,08,00,000/ –ఒక్కకోటి ఎనిమిది లక్షల రూపాయలులతో ప్రభుత్వం అందించిన 3 ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సంబరాల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మొదలుపెట్టింది అన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు



2023–24 మరియు 2024–25 సంవత్సరంలో వడ్డీలేని 8,28,31,000/– రుణాలను అందించిందని తెలియజేశారు. ఆత్మకూర్ మరియు మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ కొరకు 6,00,00,000/.ఆరుకోట్ల రూపాయలు.చెక్కును అందించారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోధముల చెక్కులను, లోన్ భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





కురవి జూలై 19(నివాస్ న్యూస్)

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం సాయంత్రం కురవి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు, ప్రభుత్వ కల్పించిన డైట్ మెనూ ప్రకారం సుచి శుభ్రమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, వసతి గృహంలోని పరిసరాలను నిత్యం సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు, పిల్లల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు, వినూత్నమైన డిజిటల్, ఏఐ ద్వారా ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అభ్యసన సామర్థ్యాలు సాధించేలా అర్థవంతంగా బోధన చేయాలినీ తెలిపారు.కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ విజయ, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## శ్రీ శ్లోక, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

బొల్లారం: జులై 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. రానున్న ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని శనివారం శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో ఎంతో సంబురంగా బోనాల సంబరాలను జరిపామని చెప్పారు. ఈ బోనాల సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు పోతురాజు వేషాలతో, అమ్మవారి వేషధారణతో ఎంతగానో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం అమ్మవారి దీవెనలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై మెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ. ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా బోనాల పండుగ శు



భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, శ్రీ వాగ్దేవి పాఠశాల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, సాగరిక, గిరిజ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 21న సిడిపిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు

భీమవరం : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న సిడిపిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, ప్రీ స్కూల్స్ బలోపేతానికి చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

# దౌత్య బేధాల తర్వాత తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు.హా

జులై 23–24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్–బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని..ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25–26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు.హా

గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేకమంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్‌ను విరమించుకున్నారు. సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రులపైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

# కడుపులో కత్తులు పెట్టుకొని రాజకీయం చేయడం చేతకాదు ఈటెల రాజేందర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**

హైదరాబాద్: హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదన్నారు. మనకు మనం భారత రాష్ట్ర సమితి నుంచి బయటకు రాలేదని.. వెళ్లగొట్టారని వ్యాఖ్యానించారు. 2021 నుంచి ఆ పార్టీలో నరకం అనుభవించానన్నారు. “గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉ న్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తాం.

# సిఎలు వృత్తి నైపుణ్యం పెంచుకోండి : లోకేష్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : చార్టర్డ్ అకౌంటెంట్స్ వృత్తినైపుణ్యత పెంచుకుంటే తిరుగుండదని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. స్థానిక బండ్లమూడి గార్డెన్స్‌లో శనివారం సిఏ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అన్నారు. గుంటూరులో వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలు వస్తున్నారన్నారు. డాక్టర్లు, ఇంజినీర్లకంటే సిఏ చదువుతున్న 10 వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ అని ఆయన తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతమని, గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సిఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారన్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యంమని, సిఏ కోర్సు కష్టతరమైనా యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుందని చెప్పారు. సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉ ంటుందని, ఆ బ్రెయిన్ చార్టర్డ్ ఎకౌంటెంట్‌దేనని అన్నారు. సిఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్ పడుతుందన్నారు. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదని, జీవితానికి మణిహారం లాంటిదని ఉద్బోధించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో 2026 లో ఉత్పత్తి ప్రారంభం


## రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణ



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ జూలై 19**

హనుమకొండ కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,హారైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని.. పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. 2026లో కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయన్నారు. భవిష్యత్తులో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాటమని చెప్పారు. “ఇక్కడ రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను ప్రధాని మోదీ మంజూరు చేశారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. వరంగల్‌కు ఇప్పటికే విమానాశ్రయం రావాల్సి ఉంది. ఎయిర్‌పోర్టుకు భూములు ఇవ్వాలని గతంలో కేసీఆర్‌ను ఎన్నోసార్లు అడిగాం. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాం” అని పేర్కొన్నారు.

# పసుపు రైతులకు చెక్కుల పంపిణీ




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో 2024 జనవరిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారంను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం 308 మంది రైతులు, ట్రేడర్లు నష్టపోయారు. వీరిలో 294 మంది రైతులు, 14 మంది ట్రేడర్లు ఉండగా, వీరంతా కలిపి దాదాపు 23 వేల పసుపు బ్యాగులు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేశారు. ఈ నష్టానికి అంచనా విలువ సుమారు రూ.45 కోట్లుగా అంచనా వేశారు. బీమా కంపెనీలతో చర్చించి దాదాపు ఏడాదిన్నర తరువాత పరిహారం పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బీమా కంపెనీతో నిరంతర చర్చలతో రూ.36 కోట్లకు పైగా క్లెయిమ్ తెప్పించగలిగామన్నారు. మొత్తం బీమా పరిహారంలో రూ.20 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లగా, రూ.4.75 కోట్లు ట్రేడర్లకు, మరో రూ.10 కోట్లు శుభం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి విడుదలయ్యాయని తెలిపారు. క్వింటాళ్‌కు రూ.7 వేల చొప్పున నష్టాన్ని అంచనా వేసి, ఆ దిశగా చర్యలు ప్రారంభించామన్నారు. ఇంకా రైతులకు అందాల్సిన రూ.21 కోట్ల వ్యత్యాసం చెల్లింపుపై కేంద్రం, రాష్ట్ర స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని, పూర్తిగా న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవతేజ మాట్లాడుతూ నష్టపోయిన పసుపు రైతులకు కొంత భాగం నగదు మాత్రమే అందిస్తున్నామని, త్వరలోనే మిగిలిన నష్ట పరిహారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రూ.20,54,32,209 చెక్కును బాధిత రైతులకు కేంద్ర మంత్రి, జెసితోపాటు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి, డీసీఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యన్నారాయణ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిఎకరాకూ నీరు.. పండ్ల తోటలేయండి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా: జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలను బలోపేతం చేసిందని చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు అన్నారు. మరో 15 రోజుల్లో నాగార్జున సాగర్ సైతం నిండే దశకు చేరుకున్న దశలో ఆగస్టు మొదటి వారం నుంచి సాగు నీరు విడుదల చేయాలని సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. శనివారం మధ్యాహ్నం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, జీడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడికాల్వ ఆయకట్టు చైర్ పర్సన్ పులికూరి కాంతారావు, డీఆర్వో మురళి పాల్గొన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూ.334 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టుల మరమ్మతులు, అన్ని మేజర్, మైనర్ కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టినట్లు చెప్పారు.

# డబ్బు లేకే నాన్న చనిపోయారు కన్నీటి పర్యంతమైన ఫిష్ వెంకట్ కూతురు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 19**




తెలుగు సినీ ఇండస్ట్రీలో తనదైన తెలంగాణ యాస, హాస్యంతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసిన నటుడు ఫిష్ వెంకట్ (ముంగిలంపల్లి వెంకటేశ్) , తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశారు. దాదాపు వందకు పైగా చిత్రాలలో హాస్య, విలన్ పాత్రలు పోషించి గుర్తింపు తెచ్చుకున్న ఆయన శు క్రవారం (జులై 18, 2025) రాత్రి తుది శ్వాస విడిచారు. కిడ్నీ, కాలేయ సంబంధిత సమస్యలతో పోరాడిన ఆయనకు అవయవ మార్పిడి అవసరమని వైద్యులు తెలిపారు. దీనికి దాదాపు రూ. 50 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో, కుటుంబం ఆర్థిక సాయం కోసం ఎదురుచూసింది. దాతల నుంచి సరైన సాయం అందకపోవడంతో చివరకు ఆయన మృత్యువుతో పోరాడుతూ కన్నుమూశారు.

ఫిష్ వెంకట్ అంత్యక్రియలు శనివారం( జూలై 19, 2025) న హైదరాబాద్‌లోని మారేడ్‌పల్లిలోని హిందూ స్మశానవాటికలో హిందూ సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. ఆయన పార్థివ దేహాన్ని సికింద్రాబాద్‌లోని అడ్డగుట్టలో ఉన్న ఆయన నివాసం వద్ద ఉంచారు. అభిమానుల సందర్శన అనంతరం అంతిమయాత్ర కొనసాగించింది. ‘గబ్బర్ సింగ్’ టీమ్, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. అయితే ఫిష్ వెంకట్ మృతిపై టాలీవుడ్ పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తామంతా ఒకే సినీ కళామతల్లి బిడ్డలం అని చెప్పుకునే వారు ఇప్పుడు కనీసం మృతదేహాన్ని చూడడానికి కూడా రాలేరా అని ప్రశ్నిస్తున్నారు.

మోసపూరిత ప్రచారంతో దెబ్బతిన్న సాయం

ఈ కష్టకాలంలో, ఫిష్ వెంకట్ కుమార్తె స్రవంతి భావోద్వేగంతో మీడియాతో మాట్లాడుతూ, తమ కుటుంబానికి ఎదురైన చేదు అనుభవాలను వివరించింది. హీరో రామ్ చరణ్ లక్షల రూపాయల ఆర్థిక సాయం చేశారంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరిగిందని, దీనివల్ల తమకు ఎవరూ సాయం చేయలేదని ఆమె వాపోయింది. ప్రభాస్ పీఏ నంటూ ఓ నకిలీ కాల్ వచ్చిందని, కిడ్నీ మార్పిడి ఖర్చు తాము భరిస్తామని చెప్పారని, కానీ అది మోసమని తర్వాత తెలిసిందని శ్రావంతి కన్నీటిపర్యంతమైంది. తమకు ఎవరైనా సాయం చేస్తారనే ఆశతో వచ్చిన ప్రతి ఫోన్ కాల్‌కు సమాధానం ఇచ్చామని, కానీ మోసపోయామని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

డబ్బు లేకపోవడం వల్లే నాన్నను కోల్పోయాం

నాన్నకు కిడ్నీ మార్పిడి జరిగి ఉంటే బతికేవారు. డబ్బు లేకపోవడం వల్లే నాన్నను కోల్పోయాం “అని స్రవంతి బోరున విలపించింది. ఈ మాటలు సినీ పరిశ్రమలో నిస్సహాయ స్థితిలో ఉన్న కళాకారుల పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపించాయని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు కూడగట్టుకున్న నటీనటులు తోటి కళాకారుడికి సాయం చేసేందుకు కూడా చేతులు రావడం లేదా.. అని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత పరిశ్రమ పెద్దలపై ఉందని అనేక మంది అభిప్రాయపడుతున్నారు.

కొద్దిపాటి సాయం, పరామర్శకు కరువై

ఆర్థిక సహాయం విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, కొందరు సినీ ప్రముఖులు ఫిష్ వెంకట్ కుటుంబానికి అండగా నిలిచారు. పవన్ కళ్యాణ్ రూ. 2 లక్షలు ఆర్థిక సాయం అందించగా, విశ్వక్ సేన్ , జెట్టి ఫేమ్ కృష్ణ మానినేని కూడా తమవంతు సహాయం చేశారని స్రవంతి వెల్లడించింది. అలాగే, రామ్ చరణ్‌కు చెందిన క్లీంకార ఫౌండేషన్ నుంచి రూ. 25 వేల సాయం అందిందని కూడా ఆమె పేర్కొంది. అయితే, సరైన సమయంలో కిడ్నీ దాత దొరకకపోవడం, చికిత్సకు అవసరమైన పూర్తి నిధులు సమకూరకపోవడంతో తన తండ్రి పరిస్థితి విషమించి కన్నుమూశారని కన్నీటి పర్యంతం అయింది. నాన్న మరణించిన తర్వాత, తమను పరామర్శించేందుకు ‘గబ్బర్ సింగ్’ టీమ్ తప్ప సినీ ఇండస్ట్రీ నుంచి పెద్దగా ఎవరూ రాలేదని ఆవేదన తెలిపింది. మా అన్న పిష్ వెంకట్ ఫ్యామిలీని అదుకునే విధంగా తమ వంతు సాయం అందిస్తామని గబ్బర్ సింగ్ టీం తెలిపింది.

తనదైన శైలిలో హాస్యంతో ప్రేక్షకుల మెప్పించిన ఫిష్ వెంకట్ లేని లోటు తెలుగు సినీ పరిశ్రమకు తీరనిది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు నెటిజన్లు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమ పెద్దలు దృష్టి సారించాలని కోరుకుందాం అని తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ

**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూలై 19**




యువతే దేశానికి సంపద, అందులోనూ తెలుగువాళ్లే ప్రపంచవ్యాప్తంగా మేధో సంపన్నులుగా ఉన్నారు ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగు యువతలో ఉంది. స్ఫూర్తిదాయకంగా ఉండాలి కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా తూకివాకంలో సమీకృత వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని పరిశీలించాను. రాష్ట్రం అంతా పరిశుభ్రంగా ఉండాలనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మూడో శనివారం నిర్వహిస్తున్నాం విద్యార్థులు తమ పాఠశాలలను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలి దేవాలయాన్ని శుభ్రంగా ఉంచుకున్నట్టే ఇల్లూ, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచాలి చెట్లు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేసుకోవాలి ఎక్కడ చెత్త కనిపించినా దాన్ని తీసుకువెళ్లి చెత్తబుట్టలో వేయగలిగితే పరిసరాలు శుభ్రంగా ఉంటాయి జపాన్‌లో ఎక్కడా రోడ్లపై చెత్తవేయరు. మనం కూడా వారిని ఈ విషయంలో అనుసరించాలి. స్వచ్ఛసర్వేక్షన్ లో 5 అవార్డులు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం తిరుపతి, గుంటూరు, రాజమండ్రి, విశాఖకు, విజయవాడ నగరాలకు అవార్డులు వచ్చాయిమన నగరాల స్వచ్ఛత కోసం పనిచేసిన పారిశుధ్య కార్మికులు, అధికారులను, ప్రజలను అభినందిస్తున్నాను స్వచ్ఛమైన పరిసరాల కోసం పాటు పడే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సమాజ సేవకులుప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి పళ్లు తోముకునే బ్రష్ నుంచి తినేప్లేట్లు, టీకప్పులు, కవర్లు చాలా ప్రమాదకరం వాతావరణం కలుషితమై మనకు క్యాన్సర్లు రావటానికి కారణం ఈ ప్లాస్టిక్ మాత్రమే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ త్వరగా భూమిలో కలవకుండా కలుషితం అవుతుంది. మొక్కలు, ఆహారం అంతా విషంగా తయారవుతోంది ప్లాస్టిక్‌ను కాలిస్తే విషవాయువులు వెలువడి శ్వాస సంబంధమైన వ్యాధులు వస్తున్నాయి ప్లాస్టిక్ వద్దు అనే నినాదాన్ని రాష్ట్రమంతా చేయాలి 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్, కప్పులు, ప్లేట్లు అన్నిటినీ నిషేధిద్దాం ప్లాస్టిక్ రహితంగా తయారైన బ్యాగులు, ఇతర ఉత ఆగస్టు 15కు రాష్ట్ర సచివాలయంలో అసలు ప్లాస్టిక్ లేకుండా చేస్తాం అక్టోబరు 2 తేదీనాటికి 17 కార్పోరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తాం అలాగే రాష్ట్రవ్యాప్తంగా దీన్ని దశలవారీగా విస్తరించి ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేద్దాం ప్రభుత్వంతో పాటు ప్రజలు ఈ మహాయజ్ఞంలో భాగంకావాలి. తిరుపతి లాంటి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం పరిశుభ్రంగా ఉ ంచాలి స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే స్వచ్ఛాంధ్రను సాధించాలి సర్క్యులర్ ఎకానమీ దిశగా మనం ప్రయత్నాలు ప్రారంభించాలి ఇంటి నుంచే ఈ ప్రక్రియను చేపట్టేలా ప్రజలు ముందుకు రావాలి. తడిచెత్త నుంచి కంపోస్టు తయారు చేసుకుని ఇంటిలోనూ వాడుకునేందుకు అవకాశం ఉందితూకివాకంలో 300 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ కోసం ఓ పారిశ్రామిక పార్కు తయారు చేశాం వినియోగించిన నీటిని సాగునీటి కోసం పంపిణీ చేస్తున్నాం సింగపూర్ లాంటి దేశాల్లో నీటి పునర్వినియోగం జరుగుతోంది వివిధ తడి వ్యర్థాల ద్వారా బయో గ్యాస్, కంపోస్టు, పొడిచెత్తతో ప్లాస్టిక్ గ్రాన్యుల్స్ తయారు చేసేందుకు అవకాశం ఉంది తిరుపతి భారత దేశానికే ఆదర్శం కావాలి పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో రీసైకిల్డ్ ప్లాస్టిక్ తో తయారు చేస్తున్నారు బాధ్యత కలిగిన పౌరులుగా రహదారులపై చెత్తవేయొద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను రోడ్లూ మన సొంతమేనని అంతా భావించాలి. అప్పుడే అవిశుభ్రంగా ఉ ంటాయి 123 మున్సిపాలిటీల నుంచి 9 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి తడి చెత్త 5500 టన్నులు, పొడి చెత్త 3500 మెట్రిక్ టన్నులు వస్తోంది గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి వెళ్లింది అక్టోబరు 2 తేదీనాటికి గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను కూడా తొలగిస్తాం ఇటీవల వచ్చిన 20 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూడా డిసెంబరు నాటికి తొలగించి రోడ్లపై చెత్త లేకుండా చూస్తాం.

# లిక్కర్ కేసులో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్ట్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అమరావతి : రాష్ట్రంలో సంచలనంగా మారిన లిక్కర్ కేసులో వైసిపి రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపుగా ఐదుగంటల పాటు శనివారం విచారించిన అనంతరం సాయంత్రం ఆరు గంటల ప్రాంతలో మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్లు సిట్ అధికారులు ప్రకటించారు. ఆయన్ను ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఎసిబి కోర్టు జడ్జి ముందు హాజరుపరచనున్నారు. ఇదే కేసులో అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి సోమవారం ఉదయం సిట్ అధికారుల ముందు విచారణకు హాజరుకావాలంటూ నోటీస్ అందజేశారు. కీలకమైన ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ కోసం ఎంపి హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆ రెండు కోర్టులు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన నేపథ్యంలో ఆయన శనివారం మధ్యాహ్నం విజయవాడలోని సిట్ అధికారులు ముందు హాజరయ్యారు. లిక్కర్ కేసులో మొత్తం 41మందిని నిందితులుగా చూపగా ఇందులో 40మంది పేర్లను పేర్కొన్న అధికారులు 41వ పేరును ఖాళీగా ఉంచినట్లు తెలిసింది. బహుశా అంతిమ లబ్ధిదారుని పేరు కోసమేమన్న ఖాళీగా ఉంచి ఉంటారేమోననే చర్చ నడుస్తోంది. లిక్కర్ కేసులో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ఎ4గా చూపించారు. . ఈ కేసులో ఎంపి మిథున్‌రెడ్డి అత్యంత కీలకమైన వ్యక్తిగా దర్యాప్తు బృందాలు భావిస్తున్నాయి.

# స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ బాబురావు





రేపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి నిజాంపట్నం మండలం అదవులదీవి జడ్పీహెచ్ హైస్కూల్ నందు నిర్వహించిన స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అడవులదీవి పీఎస్ సబ్ ఇన్స్పెక్టర్ బాబురావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారించడంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా విద్యార్థులు మత్తు పానీయాలు, గంజాయి మరియు గుట్కా పాన్ పరాగ్ లకు దూరంగా ఉండాలని విద్యార్థుల భవిష్యత్తుపై చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ బాబురావు పలు సూచనలు సలహాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ వి సాంబశివరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని సబ్ ఇన్స్పెక్టర్ నీ దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ నియంత్రణతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్లాస్టిక్, పాలిథీన్ కాలుష్యాన్ని నివారించాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలని ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించినప్పుడే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం వాడపాలెం సర్పంచ్ త్సామా ఆదినారా యణమూర్తి అధ్యక్షతన జరిగిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. కొత్తపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా ఉ ద్యాన అధికారి బీవీ రమణ తదితరులతో కలిసి ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కట్టుబడి ఉంటామంటూ స్కూల్ విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదామంటూ ర్యాలీ చేశారు. స్కూలు విద్యార్థులతో ప్లాస్టిక్ కాలుష్య నివారణపై అవగాహన కలిగిస్తూ మానవ హారం నిర్వహించారు. జనపనార సంచులను పంచిపెట్టారు.




అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపుదల కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కఅషి చేస్తుందన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలన్నా, పరిశుభ్రత పెరగాలన్నా అధికారులు సిబ్బందితోపాటు ప్రజలు సైతం కలిసి రావాలన్నారు. బండారు బుల్లి తాత, కంఠం శెట్టి శ్రీనివాస్, బండారు అబ్బులు, బీర్ ఇస్సాక్, ఎంపీడీవో నరేష్ కుమార్, ఎం ఈ ఓ ఎం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం బూత్ కన్వీనర్ ఎనుముల నాగేశ్వరరావు



రేపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు..రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ – స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ సూచనలతో నిజాంపట్నం మండలం అధ్యక్షులు దండుప్రోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం రోజున నిజాంపట్నం మండలం దిండి గ్రామంలో "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమం లో ఐటీడీపి నిజాంపట్నం అధ్యక్షులు పరిశా నాగ కిషోర్ మరియు బూత్ కన్వీనర్ ఏనుముల నాగేశ్వరరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ కాసుల నాగేశ్వరరావు, యేమినేని ఆదినారాయణ, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత సాధ్యం : ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

కపిలేశ్వరపురం (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంతోనే స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం కపిలేశ్వరపురం మండలంలోని అంగర లో జరిగిన స్వర్ణఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదామంటూ నినాదాలు చేశారు. మండల గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులతో కలిసి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్లాస్టిక్ కాలుష్య



నివారణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే మానవహారం చేశారు .

# వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉ ంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.

# జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్

తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.



నివాస్ న్యూస్

# అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హోమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.